డిగ్రీ కోర్సుల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 4: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని డిగ్రీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్ సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

పీజీ డిప్లామా ఇన్ కలినరీ ఆర్ట్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 7 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

త్వరగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

హిమాయత్‌నగర్, ఆగస్టు 4: భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలిస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేండ్లుగా ప్రభుత్వ, భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకుని పేదలు జీవనం సాగిస్తున్నారన్నారు. తాము చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించడం హర్షణీయమన్నారు.

పేదలకు రక్షణ క ల్పించి, భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పూర్తి స్థాయిలో సర్వేచేసి పేదలకు త్వరితగతిన పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు.



రహ్మత్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

రహ్మత్‌నగర్ డివిజన్, ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో ఆదివారం బండ మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్, ఆగస్టు 4

న్యాయవాదులు క్రియాశీలక పాత్ర వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

హిమాయత్‌నగర్, ఆగస్టు 4 : ప్రజా స్వామికవ్యవస్థలో న్యాయవాదులు క్రియాశీలక పాత్ర వహించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షుడు పొట్ల మాధవరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఐఏఎల్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నేరచట్టాలపై పార్లమెంట్‌లో సరైన చర్చ జరపకుండానే, ఏకపక్షంగా ఆమోదింపజేశారని, చట్టాలు మానవ హక్కులు, భావ స్వేచ్ఛకు సంకెళ్లు వేసే విధంగా ఉండకూడదన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం సరైన నిధులు కేటాయించి, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దుస్సా జనార్దన్, ఉదయ్‌భా స్కర్, కృష్ణా రావు, పి.రాములు, గుర్రం రాజశేఖర్‌రెడ్డి, డి.జయ శ్రీనివాస్, వెంకటేశ్, ఉదయ్ శంకర్, శేషగిరి రావు, భగత్‌సేన్, తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్‌లో అగ్నిప్రమాదం

అబిడ్స్, ఆగస్టు 4 : మరమ్మతు పనులు చేపడుతున్న ఓ వాణిజ్య భవనంలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న ఘటన అబిడ్స్ పరిధిలో జరిగింది. తాజ్‌మహల్ హోటల్ పక్కనే ఉన్న ఓ భవనంలో మరమ్మతు పనుల నిమిత్తం వెల్డింగ్ పనులను చేపడుతుండగా నిప్పు రవ్వలు పక్కనే ఉన్న సామాగ్రిపై పడటంతో మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఆ సమయంలో భవనంలో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది.

ఆపదలో ఆపద్బంధులా సీఎంఆర్ఎఫ్..

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్, ఆగస్టు 4 : పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఆపద్బంధులా ఆదుకుంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం 22 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఫయాజ్, నజీర్, లియాకత్ అలీ, రాకేశ్, చోటు, గని, ధనుజ, స్రవంతి, రమాదేవి, బేగం, సమీనా, సురేందర్, పెద్దిం టి కుమార్, అహ్మద్, అర్షద్, తరుణ్, రఘు, రమేశ్, గోపిచంద్, బసప్ప, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే.. పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే మాగంటి

బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, ఆగస్టు 4: ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదివారం సమావేశమయ్యారు. అబ్దుల్‌సమద్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్‌లో జరిగిన అభివృద్ధి గురించి మాగంటి ప్రస్తావించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎర్రగడ్డ డివిజన్‌లోని వందలాది పేద కుటుంబాలకు బాసటగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాలని.. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, షరీఫ్‌ఖురేషీ, జావిద్, సలీమ్, విజయసింహ తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల కోసం పోరాడేది బీఎస్పీనే..

ఖైరతాబాద్, ఆగస్టు 4 : బహుజనుల కోసం అవిశ్రాంత పోరాటాలు చేసేది ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్ అన్నారు. లక్డీకాపూల్‌లోని ఆ పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..బీఎస్పీ వ్యవస్థాపకులు దివంగత కాన్షీరాం, మాయవతిలు నిస్వార్థంగా బహుజనుల కోసమే పోరాడారని, పదవులను త్యాగం చేశారని గుర్తు చేశా రు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై ఇప్పటికే తమ అధినేత్రి మాయావతి తన వైఖరిని స్పష్టం చేశారని, కానీ దీనిని రాజకీయంగా బీజేపీ వాడుకుంటున్నదన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ డీజీపీ, బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అశోక్ సిద్ధార్థ్

నేటినుంచి హెల్త్ క్యాంప్‌లు

జూబ్లీహిల్స్,ఆగస్టు 4: నేటినుంచి జీహెచ్ ఎంసీ వెక్టర్ బోర్న్ డిసీజెస్ హెల్త్ క్యాంప్‌లు అన్ని పీహెచ్‌సీల పరిధిలో నిర్వహిం చనున్నారు. బల్దియా ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం.. పచ్చదనం 'కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. బంజారాహిల్స్ డివిజన్‌లో ఇటీవల కొన్ని డెంగ్యూ కేసులు రావడంతో ఆయా ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించారు. దీంతోపాటు బంజారాహిల్స్ డివిజన్‌లో ఎన్ బీటీ నగర్, ఎన్‌బీ నగర్, జూబ్లీహిల్స్‌లలో వీబీడీ హెల్త్ క్యాంప్‌లు నిర్వహించను న్నారు. 'స్వచ్ఛదనం.. పచ్చదనం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ యూ సుఫ్‌గూడ డివిజన్, కమలాపురి కాలనీలో ప్రారంభించనున్నారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

శంషాబాద్ రూరల్, ఆగస్టు 4: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం తన నివాసం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు వైద్య సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన 15 మంది బాధిత కుటుంబ సభ్యులకు రూ.12,50,000 చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. తెలంగాణలోని పేదవర్గాలకు వైద్యపరమైన సకారం అందించి ప్రజలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు.ఆరోగ్య తెలంగాణ కోసం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు చెన్నం అశోక్, జాంగీర్‌ఖాన్, ఆయిల్ కుమార్, పార్టీ నాయకులు వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్, మురళీయాదవ్, మాజీ వైస్ ఎంపీపీ సురేశ్‌గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్‌గౌడ్, మనోహర్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

7న ప్రజా కళల పండుగను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె నరసింహ

హిమాయత్‌నగర్, ఆగస్టు 4: యువతను చైతన్య పరిచేందుకు ఈ నెల 7న రవీంద్ర భారతిలో జరిగే ప్రజా కళల పండుగను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ కళాకారులకు పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ప్రజానాట్యమండలి రాష్ట్ర ముఖ్య నాయ కుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాకారుల సమస్యలను పరిష్కారం చేయడంతో పాటు కళాకారులకు తగిన ప్రాధాన్యత కల్పించి గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, కన్నం లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, కొండల్‌రావు, పి,నళిని పాల్గొన్నారు.

మహిళలపై జరిగే దాడులను నిలువరించాలి..

హిమాయత్‌నగర్, ఆగస్టు 4: రాష్ట్రంలో మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న వేధింపులు, దాడులను నిలువరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేంపావని డిమాండ్ చేశారు. ఆదివారం హిమా యత్‌నగర్‌లోని ఫోరం రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పని ప్రదేశంలో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి, రక్షణ కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటా యించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళలు వారికి సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

రోడ్డుకు మరమ్మతులు..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నుంచి నార్సింగి మున్సిపాలిటీ పరిధి వరకు ఉన్న రహదారి గుంతలమయంగా మారింది. దీంతో నిత్యం వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. దీంతో అదివారం కాలనీ వాసులందరూ కలిసి గుంతలు పూడ్చారు. – బండ్లగూడ, ఆగస్టు 4

వాసవీ వెల్ఫేర్ అసోసియేషన్ అమావాస్య అన్నదానం

మణికొండ మున్సిపాలిటీ వాసవీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ వెల్ఫేర్ కార్యాలయం సమీపంలో దాదాపు ఐదువందల మంది పేదలకు అన్నదానం చేశారు. – మణికొండ, ఆగస్టు 4

ఘనంగా మెరీడియన్ ఇంటర్ స్కూల్ కల్చరల్ కాంపిటీషన్

సంప్రదాయ నృత్యంతో అలరిస్తున్న విద్యార్థినులు

జూబ్లీహిల్స్, ఆగస్టు 4 : బంజారాహిల్స్ రోడ్ నంబర్-7 లోని మెరీడియన్ స్కూల్‌లో ఆదివారం ఇంటర్ స్కూల్ కల్చరల్ కాంపిటీషన్.. మిలాంజ్-2024 పోటీలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నగరంలోని 20 పాఠశాలలకు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు పాల్గొన్నారు. సంప్రదాయ భరతనాట్యం, కూచిపూడి, కథక్‌తో పాటు పాశ్చాత్య నృత్యాలు, సంగీతం, వీధి నాటకాలు, మైమ్, కల్చరల్, డిబేట్, ఫేషియల్ ఫాంటసీ, పద్యాల పోటీలు వంటి విభిన్న రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెన్సార్ బోర్డు సభ్యురాలు, రచయిత డాక్టర్ శ్రీలేఖ కోచెర్లకోట ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ బుట్టా రేణుక, స్కూల్ ప్రిన్సిపాల్ నిషిరాణా, తదితరులు పాల్గొన్నారు.

1969 ఉద్యమకారులకు పెన్షన్లు ఇవ్వాలి

కాచిగూడ : 1969 తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు ఇవ్వాలని 1969 తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్ ఎస్. గోపాల్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు 75 ఏండ్లకు పైబడి ఉండడంతో అనారోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. పెన్షన్, ఉచిత వైద్యం, ఇండ్ల స్థలాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్ష పదవిపై ఆరోపణలు మానుకోవాలి

గడ్డం శ్రీనివాస్ యాదవ్

మీడియా సమావేశంలో నియామకపు పత్రాన్ని చూపిస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్

ఖైరతాబాద్, ఆగస్టు 4 : అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నెల 23న జాతీయ అధ్యక్షుడు సెల్వం చేతుల మీదుగా అధ్యక్షుడిగా నియామకపు పత్రాన్ని అందుకున్నానని, సామాజిక వర్గం అభ్యున్నతికి, వారికి సేలందించేందుకు ఈ పదవీని స్వీకరించానని తెలిపారు. కానీ నిన్నటి వరకు కొనసాగిన పాత కమిటీ తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తుందన్నారు. తన పదవీపై ఏదైనా ఆక్షేపణలు ఉంటే జాతీయ నాయకత్వాన్ని సంప్రదించాలని, కానీ అలా చేయకుండా కావాలనే దుష్ప్రచారం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాలను పర్యటించి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అఖిల భారత యాదవ మహాసభ, కృష్ణ మాదవ్ గ్లోబల్ ఫెడరేషన్ సంయుక్త ధ్వర్యంలో ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో చట్టసభలకు ఎన్నికైన యాదవ ప్రజాప్రతినిధుల సత్కార కార్యక్రమాన్ని ఈ నెల 8న న్యూఢిల్లీ సంసద్‌మార్గ్‌లోని ఎన్‌డీఎంసీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులు అధిక సంఖ్యల్లో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కుమార్ యాదవ్, చిన్న శ్రీనివాస్, చల్లా ఆనంద్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం, లోకేశ్, మేకల కార్తిక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికే సముచిత స్థానం

బీఆర్ఎస్ సీనియర్ నేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



రాష్ట్ర నేత కార్తీక్‌రెడ్డిని కలిసిన మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు

మణికొండ,ఆగస్టు 4 : కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కా ర్యకర్తకు భవిష్యత్‌లో సముచితమైన స్థానం కల్పించేందుకు అధిష్టానం సిద్ధంగా ఉందని రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నేత సంఘం శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువజన విభాగం కార్యకర్తలు ఆదివారం కార్తీక్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యున్నతి కోసం పలు అంశాలను ఆయనతో కలిసి చర్చించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ..మణికొండ మున్సిపాలిటీలో పార్టీని అభివృద్ధి పర్చే విషయంలో కార్యకర్తలు అంతా సమష్టిగా ముందుకు సాగాలని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి భవిష్యత్‌లో సముచితమైన స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువజన విభాగం పార్టీ కోసం అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అపకా శవాదులంతా పార్టీని వీడినా బీఆర్ఎస్‌కు ఎలాంటి డోకా లేదని, నాయకులు పార్టీలు మారినా క్యాడర్ పటిష్టంగానే ఉందన్నారు. మీకందరికీ ఎలాంటి సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని కార్తీక్‌రెడ్డి కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. భవిష్యత్‌లో ఏ ఎన్నికలు వచ్చినా ఖచ్చితంగా మణికొండ మున్సిపాలిటీలో పార్టీ జెండా ఎగురవేసి తీరుతామని ఆయనఅ న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎల్లస్వా మి, మహేశ్‌యాదవ్, శివముదిరాజ్, హు స్సేన్, తిరుపతి, గట్టు చంద్రశేఖర్‌గౌడ్, రవికుమార్, రవి, విజయ్, సతీశ్, బాలకృష్ణ, శ్రీనివాస్, ఉదయ్, రామాంజీ, భాస్కర్, తరుణ్, అనిల్, ఆదర్శ, గణేశ్, భరత్, చందు, లింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డును వ్యాన్‌తో ఢీకొట్టి పరార్..

వెంగళరావునగర్,ఆగస్టు 4 డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా వ్యాన్‌ను ఆపడానికి యత్నిస్తున్న హోంగార్డును డ్రైవర్ వాహనంతో ఢీకొట్టి పరారయ్యాడు. మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..ఎస్ఆర్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఐసీఐసీఐ బ్యాంక్ మలుపు వద్ద ట్రాఫిక్ పోలీసులు ఈ నెల 3 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో మైత్రీవనం నుంచి ఎస్ఆర్ నగర్ వైపునకు వస్తున్న వ్యాన్ డ్రైవర్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించా డు. అక్కడున్న హోంగార్డు సుభాన్ వ్యాన్‌కు అడ్డుగా వెళ్లి ఆపేందుకు యత్నించాడు. బారికేడ్లను వ్యాన్‌తో ఢీకొట్టి వాహనదారుడు పరారయ్యాడు. దీంతో వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించిన సుభాన్‌కు గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని దవాఖానకు తరలించారు. సుభాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు గాలికి..!

- ఇష్టానుసారంగా నిర్మాణాలు..
- దుమ్ము, ధూళితో స్థానికుల అవస్థలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో స్థానికులు..

బండ్లగూడ, ఆగస్టు 4 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయితే.. బహుళ అంతస్తులను ఇండ్ల మధ్యలోనే చేపడుతున్నా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడంలేదు. దుమ్ము, ధూళితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఓనగర్‌లో నిర్మాణ పనుల్లో భాగంగా గత మంగళవారం రాత్రి క్రేన్‌పై నుంచి బకెట్ ఊడి ఓ భవనంపై పడింది. అదే సమయంలో ఆ భవనంపై ఓ మహిళ చిన్నారితో వాకింగ్ చేస్తున్నది. అయితే..తృటిలో ప్రమాదం తప్పింది. ఒకవేళ ఆ బకెట్ వారిపై పడితే జరగరాని నష్టం జరిగేది. దీంతో స్థానికులందరు కలిసి సందరు బిల్డర్‌ను నిలదీయగా.. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సదరు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఓనగర్‌లో జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణం

ఈ నిర్మాణం ప్రారంభం అయిననాటి నుంచి స్థానికంగా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు నిబంధనలు పాటించని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి. – వాసవి, మాజీ వార్డు సభ్యురాలు

అధికారులు చర్యలు తీసుకోవాలి...

కిస్మత్‌పూర్ ఓం నగర్‌లో జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాదారులు నిబంధనలు పాటించేలా స్థానిక మున్సిపల్ అధికారులు చర్య లు తీసుకోవాలి.

నిబంధనలు పాటించాలి..

ప్రజలకు ఇబ్బందులు రాకుండా నిర్మాణాలు చేపట్టాలి. కిస్మత్‌పూర్ ఓనగర్‌లో నిర్మిస్తున్న ఓ కన్‌స్ట్రక్షన్ వారు సరైన నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రమాదాలకు దారి తీస్తుంది. ఇటీవల జరిగిన ప్రమాదంతో స్థానిక ప్రజలు మరింత భయందోళనకు గురి అయ్యారు. ఇప్పటికైనా నిర్మాణ దారులు నిబంధనలు పాటించి నిర్మాణాలు చేపట్టాలి. – శీలతసురేశ్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్

అక్రమ నిర్మాణం..

వెంగళరావునగర్, ఆగస్టు 4 : నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి అక్రమంగా భవనం నిర్మిస్తున్నాడు. వెంగళరావునగర్ కాలనీలోని డీ-బ్లాక్‌లో ఓ వ్యక్తి కేవలం 80 గజాల స్థలంలో నిబంధనల ప్రకారం జీ ప్లస్ వన్ భవనాన్ని మాత్రమే నిర్మించేందుకు ఆస్కారం ఉండగా....ఏకంగా 3 అంతస్తులతో పాటు..ఆపై పెంట్ హౌస్ నిర్మాణాన్ని కూడా చేపట్టాడు. కొద్ది పాటి స్థలంలో ఇంత పెద్ద భవనాన్ని నిర్మించేటప్పుడు కనీసం ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కూడా కేటాయించలేదు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవనం నిర్మిస్తున్నా..బల్దియా సిబ్బంది పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ ఉన్నతాధికారులు దీనిపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

'ది రెసిలెంట్ పాత్' ఆవిష్కరణ

జూబ్లీహిల్స్,ఆగస్టు4: వేగవంతమైన ప్రపంచంలో అభివృద్ధిని కాంక్షిస్తూ జీవన సమతుల్యత, అంతర్గత సామరస్యాన్ని ఆవిష్కరించే అద్భుత రచన 'ది రెసిలెంట్ పాత్' అని అపోలో హాస్పటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి కితాబిచ్చారు. అపోలో హాస్పటల్‌కు చెందిన ప్రముఖ హోం గ్రోన్ సీఈఓ సుబ్రహ్మణ్యం యడవల్లి రాసిన తొలి పుస్తకం 'ది రెసిలెంట్ పాత్' ను ఆదివారం రాత్రి హోటల్ దసపల్లాలో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్, మాజీ మేజర్ జనరల్ ఎన్.శ్రీనివాస రావు, యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య , తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. డయాగ్నస్టిక్ సెంటర్‌లో వార్డు బాయ్‌గా ప్రారంభించిన ప్రయాణం నేడు రీజనల్ సీఈఓగా చేర్చిన నాలుగు దశాబ్దాల ప్రస్థానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రల హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీదేవి యడవల్లి, పూర్వ ఏపీ ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ త